## పాఠము - 62

# ఎక్కువగా ప్రమాణములు చేయుట

ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఈ విధముగా ఉపదేశించెను:

وَاحْفَظُوٓا۟ أَيْمَٰنَكُمْ ۚ

**"మీరు మీ ప్రమాణాలను పదిలము చేసుకోండి." (5:89)**

హజరత్ అబూ హురైరా (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించెను: *(బుఖారి, ముస్లిం)*

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ప్రబోధించిరి:

**"(అసత్య) ప్రమాణము సరుకులను అమ్ముటకు పనికొచ్చునుగాని అదిసమృద్ధిని హరించును."**

హజరత్ సల్మాన్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించిరి: (తిబ్రాని, సహీ) ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ప్రబోధించిరి:

"మూడు రకాల జనులను అల్లాహ్ (ప్రళయ దినం) పలకరించడు. వారి పాపములను దూరము చేయడు, వారికి భయంకర శిక్ష విధించబడును. 1. వ్యభిచారము చేయు వృద్ధుడు. 2. గర్వము, అహంకారము గల బిచ్చగాడు. 3. అల్లాహ్‌ను తన వ్యాపారముగా చేసుకొన్నవాడు. అల్లాహ్‌పై ప్రమాణము చేసి సరుకును విక్రయించేవాడు, ప్రమాణము చేసి సరుకు అమ్మేవాడు.

హజరత్ ఇమ్రాన్ బిన్ హుస్సేన్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించిరి: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ప్రబోధించిరి: "అన్నింటికంటే ఉత్తమమైన కాలము నా తరువాత వచ్చునది. ఆ పిమ్మట వచ్చునది" హజరత్ ఇమ్రాన్ (రజి అల్లాహు అన్హు) " ప్రవక్త తన

తరువాత రెండు కాలములు పలికారో లేక మూడు కాలములు పలకెనో నాకు గుర్తులేదు"అని తెలిపిరి. తరువాత ప్రవక్త (స)ఈ విధముగా తెలిపెను. "మీ తర్వాత కొందరు వస్తారు. వారు తమను సాక్ష్యానికి పిలవక ముందే సాక్ష్యం ఇస్తారు. నమ్మకద్రోహానికి పాల్పడతారు. నిజాయితీగా ఉండరు. మొక్కుబడులు చేస్తారు. కాని వాటిని పూర్తిచేయరు. వారిలో లావుతనం కనిపిస్తుంది"

(సహీ ముస్లిం)

హజరత్ అబ్దుల్లా బిన్ మస్ఊద్ (రజి అల్లాహు అన్హు) ప్రవక్త బోధనను ఈ విధముగా ఉల్లేఖించారు:

"అందరికంటే ఉత్తమ ప్రజలు నా కాలపు ప్రజలు. పిమ్మట నా తరువాత వచ్చువారు. ఆ పిమ్మట తరువాత వచ్చువారు. తరువాత వచ్చువారు తమ ప్రమాణమునకు ముందే సాక్ష్యము పలుకుదురు. సాక్ష్యము ముందు ప్రమాణము చేయుదురు. (అంటే తమ ప్రమాణము చేయుటలోగాని, సాక్ష్యము పలుకుటలోగాని నిజాన్ని ఖాతరు చేయరు)."

హజరత్ ఇబ్రాహీం నఖయీ (రహమతుల్లా అలై) ఇలా తెలిపిరి: "మా చిన్న వయస్సులో మా పెద్దలు మమ్మల్ని వాగ్దానానికి, సాక్ష్యములకు కట్టుబడి ఉండవలెనని దండించెడివారు."

## దీనిలో 8 ప్రకరణములు కలవు

1) ప్రమాణాలను పదిలము చేయుటకు ఆజ్ఞాపించబడినది.

2) ప్రమాణము చేసి సరుకు అమ్ముటవలన దానిలోని సమృద్ధిని కోల్పోతారు.

3) సరుకును కొన్నప్పుడు, అమ్మినప్పుడు అనవసర ప్రమాణములు చేయువారిని హెచ్చరించబడెను.

4) నేరములకు కారణములు చిన్నవి అయినప్పటికీ అభిముఖము చూపుట వలన అవి పెద్దవి అగును.

5) కోరక ముందు ప్రమాణము చేయువారిని నివారించబడెను.

6) ప్రవక్త మూడు, నాలుగు కాలముల పరిమితుల ప్రాముఖ్యతను తెలిపి తరువాత జరుగునది తెలిపెను.

7) సాక్ష్యము కొరకు ముందే సాక్ష్యము ఇచ్చుటకు సిద్ధమగువారిని వారించబడెను.

8) సలఫె సాలిహీన్ పిల్లలను వాగ్దానానికి, సాక్ష్యానికి కట్టుబడి ఉండనిచో దండించెడివారు.